గణనాథా నీకు వందనం

పార్వతీ తనయుడు గణనాథుడికి పూజలు కొనసాగుతున్నాయి. వినాయక నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన శనివారం మండపాలన్నీ భక్తులతో కళకళ లాడాయి. బొజ్జగణపయ్యకు భక్తులు వివిధ వంటకాలతో నైవేద్యాలు సమర్పించారు. అలాగే నిమజ్జనాలు కూడా జోరందుకున్నాయి. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.


బూర్జ: కొండపేటలో పూజలందుకుంటున్న గణనాథుడు


పాతపట్నం: సీతారాంపల్లిలోని వినాయక మండపం వద్ద శివలింగం, ఓం ఆకారంలో దీపాలంకరణ


ఆమదాలవలస: పూజారిపేటలో అన్నదానం చేస్తున్న దృశ్యం


ఎల్.ఎన్.పేట: అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తులు


జలుమూరు: శ్రీముఖలింగంలో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణపతి


హిరమండలం: మోనింగువీధిలో వినాయకుడికి 108 రకాల వంటకాల నైవేద్యం


నరసన్నపేట: మారుతీనగర్‌లో 51 రకాల వంటకాలను నైవేద్యంగా సమర్పిస్తున్న మహిళలు

క్లుప్తంగా

గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే


సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

సరుబుజ్జిలి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని వైద్యాధికారి సంతోష్‌కుమార్ అన్నారు. రావివలస, పాలవలస, పెద్దవెంకటాపురం గ్రామాల్లో సర్వే కార్యక్రమాలను శనివారం పర్యవేక్షించారు. కార్యక్రమంలో రావివలప సర్పంచ్ వండాన కృష్ణ, ఎంఎల్‌పీహెచ్‌వో రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాదు, ఆశవర్కర్లు భవాని, విజయ పాల్గొన్నారు.

అధికారుల దృష్టికి గిరిజనుల సమస్యలు


గిరిజనుల సమస్యలపై వినతి అందజేస్తున్న దృశ్యం

సారవకోట: గ్రామాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు బ్రెడ్స్, వేదవాహిని సంస్థ ప్రాజెక్టు కో–అర్డినేటర్ జె.వి.రమణ తెలిపారు. గొ్ౌత్రిబంద గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడి సచివాలయం సిబ్బంది దృష్టికి శనివారం తీసుకొచ్చారు. తమ సంస్థ ద్వారా గిరిజన సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గౌతమ్ సిద్ధు, ధర్మారావు, మహేశ్, సూర్యనారాయణ, రామచంద్రరావు ఉన్నారు.

చెరువులో గంబూషియా చేపలు విడుదల


రాజపురంలోని చెరువులో చేపపిల్లలను విడిచి పెడుతున్న దృశ్యం

మెళియాపుట్టి: దోమల నియంత్రణ చర్యల్లో భాగంగా చెరువుల్లో గంబూషియా చేపలను విడుదల చేస్తున్నామని చాపర ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు పావని చెప్పారు. ఇందులో భాగంగా జోడూరు పంచాయతీ పరిధిలోని రాజపురం, సజ్జనాపురం గ్రామాల్లోని చెరువుల్లో 3000 చేపపిల్లలను శనివారం విడుదల చేశారు. ఈ చేపలు దోమల లార్వాను నాశనం చేస్తాయని చెప్పారు. మలేరియా నిర్మూలనలో భాగంగా గంబూషియా చేపలను చెరువుల్లో విడిచి పెట్టామన్నారు. అనంతరం రాజపురం గ్రామంలో పీఎంజేవై కార్డులను పంపిణీ చేశారు.

ముగిసిన స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు

పాతపట్నం: నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు శనివారంతో ముగిశాయి. స్థానిక మినీస్టేడియం వేదికగా రెండు రోజులుగా విద్యార్థులకు క్రీడల ఎంపికలు జరిగాయి. శనివారం బాలికల అండర్–14, అండర్–17 విభాగాల్లో క్రీడా పోటీలు జరిగాయి. నియోజకవర్గస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 25, 26వ తేదీల్లో జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభ కనబర్చనున్నారని పీడీ వై.శేఖర్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రత్నకుమారి, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూలిన భారీ వృక్షం


రోడ్డుకు అడ్డంగా కూలిన మామిడి చెట్టు

బూర్జ: గుత్తావల్లి గ్రామ ఆర్అండ్‌బీ రహదారిపై భారీ మామిడి వృక్షం శనివారం కూలిపోయింది. సుమారు వందేళ్లనాటి చెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో లాభాం, గుత్తావల్లి, అక్కులపేట గ్రామస్తులు, వాహన చోదకులు ఇబ్బంది పడ్డారు. అధికారులు స్పందించి చెట్టును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

పాతపట్నం: ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ దొర సావిత్రమ్మ, వైస్ ఎంపీపీ ఎస్.ప్రదీప్ అన్నారు. స్థానిక సీహెచ్‌సీలో శనివారం నిర్వహించిన ఆయూష్మాన్‌భవ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీహెచ్‌సీ సూపరింటెండెంట్ ఎస్.క్రిష్ణ, పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు జి.అప్పన్న, నాయకులు వరదరాజులు, రాము, వైద్యులు శేషుబాబు, అనిత, చిన్నంనాయుడు, సందీప్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో మెళియాపుట్టి


మాటాడుతున్న నాయకులు

మెళియాపుట్టి: పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి చొరవతో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్యతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు చెప్పారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. మౌలిక సదుపాయాల కల్పన, మంచినీరు, రహదారుల సమస్యలు పరిష్కారమయ్యావన్నారు. ముఖ్యంగా మండలంలోని ఎత్తైన కొండప్రాంతమైన చందనగిరి గిరిజన గ్రామానికి గతంలో రహదారి సౌకర్యంలేక రేషన్ సరుకులు, విద్య, వైద్యం కోసం గిరిజనులు అవస్థలు పడేవారు. కాలినడకనే కిందకు వచ్చి వారి అవసరాలను తీర్చుకునే పరిస్థితి ఉండేదన్నారు. ఈ పరిస్థితిలో పలుమార్లు ఎమ్మెల్యే రెడ్డి శాంతి కొండెక్కి గిరిజనుల సమస్యలను తెలుసుకున్నారన్నారు. సుమారు రూ.కోటితో ఈ గ్రామానికి రహదారి పనులు జోరుగా జరుగుతున్నాయన్నారు. అలాగే ఆంపురం రహదారిని రూ. 2 కోట్లతో నిర్మించనున్నట్టు పేర్కొన్నారు. 83 గ్రామాల ప్రజలకు సుమారు రూ.13 కోట్లతో శుద్ధజలం అందించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. జలజీవన మిషన్ ద్వారా 90 కిలోమీటర్ల పొడవు వరకూ పైప్‌లైన్ వేయాల్సిఉండగా.. శతశాతం సామగ్రి మండల కేంద్రానికి చేరుకున్నట్టు పేర్కొన్నారు. పనులు సైతం గంగరాజపురంలో జరుగుతున్నాయన్నారు. మండల నాయకుడు ఉదయ్‌కుమార్, పార్టీ మండల కన్వీనర్ యోగి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాలరాజు, శశిభూషణ్‌రావు, తేజారావు, జయమునిరావు, టి.ప్రసాదరావు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో నరసన్నపేట

నరసన్నపేట: నరసన్నపేట మండలం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు చెప్పారు. నరసన్నపేట మండల నూతన పాలక వర్గం ఏర్పడి ఆదివారం నాటికి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా శనివారం విలేకర్లతో మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను వివరించారు. రెండేళ్లలో మండలంలో రూ. 58 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. తమపాలక వర్గం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సూచనలు, సలహాలతో రూ. 2.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రూ. 1.20 కోట్లతో వైఎస్సార్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించామన్నారు. ఎమ్మెల్యే కృష్ణదాస్ గ్రాంట్ నిధులు రూ. 80 లక్షలు, జెడ్పీటీసీ గ్రాంటు రూ. 50 లక్షలతో వివిధ పనులు చేపట్టామన్నారు. వీటితో పాటు ప్రభుత్వం


మాట్లాడుతున్న మురళి, రామారావు

ఏర్పడిన నాలుగేళ్లలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 21 కోట్లతో వివిధ భవనాల నిర్మాణాలు చేశామన్నారు. నాడు–నేడు పథకంలో భాగంగా 70 పాఠశాలలను రూ. 28 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. ఇవి కాకుండా నరసన్నపేట మెయిన్ రోడ్డు రూ. 4.5 కోట్లుతో చేశామన్నారు. రావులవలస, ఉప్పరిపేట, రెల్లివలస, అంప్లాం, మోయ్యివానిపేట గ్రామాలకు రోడ్డు వేయాల్సి ఉందని పేర్కొన్నారు.

నిధులు కాజేసి నిరసనలా?


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పొందూరు: స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో మాజీ సీఎం చంద్రబాబు నిధులు కాజేసి జైల్లో ఉంటే టీడీపీ నాయకులు నిరసనలు చేయడం అర్థరహితమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్, ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చంద్రబాబుది జైలు, కోర్టు అంశం కావడంతో న్యాయస్థానాల్లో తేల్చుకోవాలన్నారు. ధర్నాలు, నిరసనలు కోర్టులు, నాయకుల ఇళ్ల వద్ద చేసుకోవాలే తప్పా.. ప్రభుత్వ కార్యాలయాల వద్ద కాదన్నారు. ప్రజా ప్రయోజనాలు కోసం జరిగే సమావేశాలు, ప్రజలకు ఉపయోగపడే సభల్లో, బహిరంగంగా టీడీపీ నాయకులు నిరసనలు చేయడం హేయమైన చర్య అన్నారు. సమావేశంలో పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బండారు జైప్రతాప్‌కుమార్ ఉన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి

పొందూరు: గ్రామాల్లో నెలకున్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నామని ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. నాడు–నేడు ఫేజ్–2 పనులకు సంబంధించి రూ. 830 లక్షలు మంజూరయ్యావని ఎంఈవో–2 పట్నాన రాజారావు చెప్పారు. గ్రామాల్లో పాడైన ఇనుప కరెంటు స్తంభాలను మార్చాలని పలుమార్లు చెప్పినప్పటికీ అధికారులు స్పందించక పోవడానికి కారణమేంటని జెడ్పీటీసీ సభ్యుడు కాంతారావు విద్యుత్ ఏఈ దుర్గాప్రసాద్‌ను ప్రశ్నించారు. కింతలిలో వీఆర్వో విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని తహసీల్దార్ ప్రసాదరావుకు ఎంపీటీసీ సభ్యుడు హనుమంతురావు ఫిర్యాదు


మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు కాంతారావు

చేశారు. రాత్రి వేళల్లో రైతు భరోసా కేంద్రాల నుంచి ఎరువులు పంపిణీ చేస్తుండడంతో అవి పక్కదారి పడుతున్నాయని పలువురు సభ్యులు ఫిర్యాదు చేశారు. పలు గ్రామాల్లో మంచినీటి కుళాయిలు వేస్తామని చెప్పి రోడ్లకు ఇరువైపులా తవ్వేసి వదిలేయడంతో ఇబ్బందులు పడుతున్నామని సమావేశం దృష్టికి పలువురు తీసుకొచ్చారు. సమావేశంలో పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్, ఎంపీడీవో హరిహరరావు పాల్గొన్నారు.

గుడ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన

ఆమదాలవలస: గుడ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆమదాలవలస మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, స్థానిక సివిల్ జడ్జికోర్టు జూనియర్ సివిల్‌జడ్జి ఎస్.మణి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి, చెడు టచ్ మధ్య వ్యత్యాసాలు తెలుసుకొని మెలగాలన్నారు. పిల్లలు దేశభక్తిని అవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షురాలు కె.విజయలక్ష్మిబాయి, అసోసియేషన్ సభ్యుడు


మాట్లాడుతున్న జడ్జి మణి

పి.వి.నరసిహులు, సీనియర్ న్యాయవాదులు, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎస్.ఎస్.స్వామి పాల్గొన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో మధుసూదనరావు

నరసన్నపేట: పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేసి.. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కరించాలని ఎంపీడీవో బి.మధుసూదనరావు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం సిబ్బందితో సమావేశమై జగనన్నకు చెబుదాంలో వచ్చిన ఫిర్యాదులపై చర్చించారు. పంచాయతీల్లో నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలని, ఇళ్ల పన్నులు వసూలు వేగం పెంచాలని సూచించారు. ఎన్ఆర్ఈజీఎస్ మెటీరియల్ కాంపోనెంట్ కింద వివిధ అభివృద్ధి పనులు చేయడానికి రూ. 60 లక్షలు నిదులు మంజూరయ్యావన్నారు. వీటితో నరసన్నపేట, లుకలాం, కామేశ్వరిపేట, కొబగాంల్లో పనులు చేయడానికి ప్రతిపాదనలు వచ్చాయని ఈమేరకు తీర్మాణాలు చేసి సకాలంలో సమర్పించాలని కోరారు. ఉపాధి ఏపీడీ మల్లికార్జునరావు, ఈఓపీఆర్‌డీ రామకృష్టారావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టుకు నోటిఫికేషన్

సారవకోట: సారవకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి జలుమూరు మండలం ఎడ్లవానిపేట మినీ అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త పోస్టు భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సీడీపీవో హెచ్.కె.కామాక్షి శనివారం తెలిపారు. కొంతకాలంగా ఇక్కడ పోస్టు ఖాళీగా ఉందన్నారు. జనరల్ కేటగిరీకి చెంది.. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోగా సారవకోట ప్రాజెక్టు కార్యాలయానికి దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు


కేజీబీవీలో దోమల మందును స్ప్రే చేస్తున్న వైద్య సిబ్బంది

జలుమూరు: దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జలుమూరు పీహెచ్‌సీ పర్యవేక్షణాధికారి చిన్న రాజులు అన్నారు. మండల కేంద్రంలో బీసీ, ఎస్సీ వసతి గృహాలతోపాటు కేజీబీవీలో దోమలు నివారణ మందులను శనివారం స్ప్రేయింగ్ చేయించారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైద్యపరీక్షలు చేశారు.

రీసర్వే వేగవంతం చేయాలి


రికార్డులు పరిశీలిస్తున్న నూరుల్ కమల్

కొత్తూరు: భూముల రీసర్వేను వేగవంతం చేయాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమల్ స్థానిక తాహసీల్దార్ చక్రవర్తిని ఆదేశించారు. మండల రెవెన్యూ కార్యాలయాన్ని ఆయన శనివారం సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. మండలంలో భూముల రీసర్వేపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచిరాచరు. స్పందనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు


వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

నరసన్నపేట: స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా నరసన్నపేట పంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు శనివారం వైద్యపరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో మధుసూదనరావు మాట్లాడుతూ.. ఈ నెల 15 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు స్వచ్ఛత సేవా కార్యాక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మాకివలస పీహెచ్‌సీ వైద్యాధికారి శిరీషా వైద్య పరీక్షలు చేపట్టారు. నరసన్నపేట పంచాయతీ ఈవో సింహాద్రి నాయుడు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం

ఆమదాలవలస రూరల్: మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం చారిత్రాత్మకమని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పేడాడ సూరపునాయుడు అన్నారు. మహిళా రిజర్వేషన్‌కు ఉభయ సభల్లో ఆమోదం లభించడంతో ఆనందం వ్యక్తం చేస్తూ కొర్లకోట గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి మహిళలు శనివారం పాలాభిషేకం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు చింతాడ అప్పారావు, సంపతిరావు రామారావు, అప్పలనాయుడు, కిరణ్, వెంకట్ పాల్గొన్నారు.


నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

సంక్షిప్తంగా...

కొమ్ముపలసలో పశువిజ్ఞానబడి నిర్వహణ

ఎల్.ఎన్.పేట: పశువులు పెంపకంపై రైతులకు అవగాహన ఉండాలని పశుసంవర్ధక శాఖ ఏడీ నారాయణరావు అన్నారు. కొమ్ముపలస గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో శనివారం పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. పశువులకు వచ్చే వ్యాధులను ముందుగా గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవటం వలన ప్రాణనష్టం నుంచి కాపాడుకోవచ్చన్నారు. మాజీ ఎంపీపీ శిమ్మ సాంబశివరావు, సర్పంచ్ రెడ్డి సుశీల, వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్డి సీతారాం పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించాలి


ఉక్కురక్షణ యాత్రలో సీపీఎం ప్రతినిధులు

పాతపట్నం: విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కె.లోకనాథం అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ఉక్కు రక్షణ యాత్ర శనివారం పాతపట్నం చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక బస్‌స్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా సభ్యులు పోలాకి ప్రసాదరావు, టి.సూరయ్య, సీఐటీయూ సభ్యులు డి.ఆదినారాయణ, ఎ.నాగరాజు, ఎం.వెంకటరావు, ఎల్.రామన్న, కె.శ్రీను పాల్గొన్నారు.

సర్వేకు సహకరించాలి

ఆమదాలవలస: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీసర్వేకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్ కోరారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. భూముల రీ– సర్వేను ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. భూమి హక్కు పత్రాలు పొందేందుకు అందరూ సహకరించాలని కోరారు. రీసర్వేపై అనుమానాలు ఉంటే మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

జగజ్జీవనరావు మృతికి సంతాపం

సారవకోట: కుమ్మరిగుంట గ్రామానికి చెందిన దళిత నాయకుడు నొపడ జగజ్జీవనరావు మృతికి పలువురు సంతాపం తెలియజేశారు. శనివారం గ్రామంలో విశ్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి ఫెడరిక్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి దళిత సంఘానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కవిగా, రచయితగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. దళిత నాయకులు కోడూరు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పాఠశాలకు పుస్తకాల వితరణ

పోలాకి: సుసరాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అమ్మసోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా 270 పుస్తకాలను శనివారం వితరణ చేశారు. ఈ సంస్థ విప్రోతో కలసి పేదపిల్లలకు, విద్యార్థులకు సహాయ సహకారాలు అందజేస్తోందని సంస్థ ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. సర్పంచ్ దుంపల ఆనందరావు, హెచ్‌ఎం నిర్మలాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా క్రీడా పోటీలకు 25 మంది ఎంపిక

ఎల్.ఎన్.పేట: నియోజకవర్గం స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్‌లో సీనియర్, జూనియర్ విభాగాల్లో కరకవలస జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 25 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం పాలక రామారావు, ఎంఎస్ఓ, పాఠశాల పీడీ డి.శారద శనివారం తెలిపారు. పాతపట్నంలోని మోడల్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో జరిగిన పోటీల్లో అండర్–14, 17 విభాగాల్లో 1500 మీటర్లు, మూడు కిలోమీటర్లు పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో తమ పాఠశాల విద్యార్థులు నిలిచారన్నారు. అలాగే 800 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచారని వివరించారు. కబడ్డీ, యోగా పోటీల్లో జిల్లా స్థాయిలో తలపడేందుకు విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతోపాటు పీడీ డి.యశోద, యోగా టీచర్ మణికంఠలను హెచ్‌ఎం అభినందించారు.


ఎల్.ఎన్.పేట: విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం రామారావు